సి.సి.పి.ఎస్.
మద్దతుదారుల
కేంద్రం నుండి

Process Safety Beacon

http://www.aiche.org/CCPS/Publications/Beacon/index.aspx

Messages for Manufacturing Personnel

This issue sponsored by

ioMosaic

ఏప్రిల్ 2011




# చిన్న లీకులను అశ్రద్ధ చేయకండి!

ఈ ప్రక్కన ఉన్న చిత్రంలో కనిపిస్తున్న చిన్న నీటి లీకు "పెద్ద ప్రమాదానికి దారితీసింది. మొదటి చిత్రానికి రెండవ చిత్రానికి మధ్య కేవలం కొద్ది నిమిషాల వ్యవధిలో జరిగింది.

ఈ సంఘటన వల్ల మనం గుర్తుపెట్టుకోవలసిన విషయం ఏమిటంటే ఉత్పాదక కర్మాగారాలలోని పైపులు / గొట్టాలకు చిన్న లీకును గుర్తించినా, వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి, సత్వరం దాని నివారణ చర్యలు చేపట్టాలని, అన్ని లీకులు, అవి ఎంత చిన్నవైనా ప్రమాద హేతువులు. వ్యర్థ విషవాయువులు, జ్వలనశీల పదార్థాలు, మండే స్వభావం ఉన్న పదార్థాలు "లీకై"తే అత్యంత ప్రమాదాన్ని కల్గిస్తాయి.





కానీ, చిత్రంలో చూపిన విధముగా ఏపదార్థమైనా "లీకై"తే ప్రమాదాన్ని తీసుకురాగలదు. పదార్థం చిన్న పరిమాణంలో "లీకైనా" శీఘ్రమే అత్యంత ప్రమాదాన్ని తీసుకువస్తుంది. జ్వలనశీల స్వభావం, తక్కువ విషపూరితమైన రసాయనం మొదట చిన్న పరిమాణంలో "లీకైనా" త్వరితగతిన అధికంగా చేరి, అగ్నిప్రమాదాన్ని కానీ, ప్రేలుడు గానీ, ఆరోగ్యానికి హానీ గానీ కలిగించవచ్చును.

## మీరు ఏమి చెయ్యాలి?

- మీ విధి నిర్వహణలో ఎప్పుడైనా, ఎక్కడైనా "లీకును" గుర్తిస్తే వెంటనే తెలియపరచండి. లీకు సంభవించే ముందు పైపులలో జరిగే మార్పులైన, సొట్టలు, రంగుపోవడం, పై తొడుగులు ఊడిపోవడం, వాయువులు వాసనలు వెలువడడం వంటివి గమనించండి. "లీకు" నివారణ చర్యలు వెంటనే తీసుకొనేలా చూడండి.
- లీకవుతున్న పదార్థాన్ని గుర్తించి, ఆ పదార్థపు స్వభావాన్ని అనుసరించి, మీ కర్మాగారంలో తీసుకోవలసిన జాగ్రత్తలు పాటిస్తూ "లీకు" నివారణ చర్యలు చేపట్టండి. ఉదా:- "లీకైన" పదార్థాన్ని శుభ్రం చేసి, దేనికైనా అద్ది, వేరొక సురక్షిత ప్రదేశంలో పారబొయ్యండి. ఆ ప్రదేశానికి రక్షణ వలయం ఏర్పరచి, అక్కడ మండే పదార్థాలను దూరంగా ఉంచేటట్టు బోర్డులను పెట్టండి. మీ కర్మాగారంలో ఏ పదార్థం లీకైతే ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోవాలో గుర్తెరిగి - ఆ పద్ధతిని పాటించండి.
- లీకును అరికట్టడానికి సమయం పడుతుందని గుర్తెరిగి, కర్మాగారంలో ఏ రకమైన చర్యలు తీసుకోవాలి అనగా, పైపులను, వెసెల్స్‌ను ఖాళీ చేయడం, యంత్రాలను నిలుపుదల చేయడం, యంత్ర భాగాలను వేరుపరచి, కర్మాగారానికి దూరంగా ఉంచడం, పని జరిగే ప్రాంతం నుంచి వేరు చేయడం. దానిలో భాగంగా లీకు పెద్దదయ్యే ప్రమాదం కూడా ఉండవచ్చని మరువకండి! పెద్దదైతే వెంటనే తగిన చర్యలు తీసుకోండి!
- యంత్ర భాగాలను పరిశీలిస్తున్నప్పుడు, తనిఖీ చేస్తున్నప్పుడు సాధారణంగా పైకి కనబడని (యంత్ర భాగాలపై కప్పిన తొడుగులు) ఏదైనా లీకులకు ఆస్కారం ఉన్నదేమో గమనించండి. మీ పరిశీలనను వెంటనే సంబంధిత వ్యక్తులకు చెప్పి, నివారణా చర్యలను చేపట్టమని తెలియజేయండి.

**లీకు "చిన్న"దైనా ప్రమాదమని మరవకండి!**

AIChE © 2011. All rights reserved. Reproduction for non-commercial, educational purposes is encouraged. However, reproduction for the purpose of resale by anyone other than CCPS is strictly prohibited. Contact us at ccps_beacon@aiche.org or 646-495-1371.

The Beacon is usually available in Afrikaans, Arabic, Chinese, Danish, Dutch, English, French, German, Greek, Gujarati, Hebrew, Hindi, Italian, Japanese, Korean, Malay, Marathi, Persian, Polish, Portuguese, Russian, Spanish, Swedish, Telugu, Turkish, and Vietnamese.